ప్రకాశం జిల్లా                                    తేది:03.02.2025

✳ గిద్దలూరు, కొమరోలు పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

✳ పోలీస్ స్టేషన్లోని నిర్వహించే పలు  రికార్డులు పరిశీలన..... నమోదైన కేసులపై ఆరా

✳ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా పోలీస్ అధికారులు కృషి చెయ్యాలి

✳ వృత్తి నైపుణ్యత, సాంకేతికత జోడించి ఇంకా మెరుగైన పోలిసింగ్ చేయాలన్న జిల్లా ఎస్పీ గారు

✳ సైబర్నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

✳ ట్రాఫిక్ నివారణ,రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

✳ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి

✳ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానం

ప్రకాశం జిల్లా, మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, కోమరోలు పోలీస్ స్టేషన్ లను సోమవారం జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, పోలీస్ పాత క్వార్టర్స్, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ గారు పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు మరియు ప్రాపర్టీని అధికారుల అనుమతితో డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు.

నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైందని, నేరాలు నియంత్రణకు మరియు చైన్ స్నాచింగ్ కేసులు సీసీ కెమెరాల ద్వారానే నేరస్తులను గుర్తించ వచ్చునని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానమన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ

కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతోగాను ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.

ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడినవారు వెంటనే 1930కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. జిల్లాలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

అనంతరం గిద్దలూరు పాత పోలీస్ స్టేషన్ మరియు పోలీసు పెట్రోల్ బంకు కోసం కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. ఈ స్థలంలో పోలీసు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సదరు స్థలమును ఈ రోజు జిల్లా ఎస్పీ గారు పరిశీలించి, తదుపరి కార్యాచరనకై అధికారులకు పలు సూచనలు చేసినారు.

నవీకరించిన కొమరోలు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ను నూతన హంగులతో ఏర్పాటు చేసినారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సిఐ మల్లికార్జున రావు, ఎస్సై ఇమ్మానుయేలు, కొమరోలు ఇన్చార్జి ఎస్ఐ కోటేశ్వరరావు మరియు సిబ్బంది ఉన్నారు.
















